క్లుప్తంగా

నేడు ప్రమాద బీమా క్యాంపు

మల్హర్: పోస్టల్ శాఖ ద్వారా రూ.396కే ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు మండలంలోని తాడిచర్ల అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ అడ్డూరి రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు(శుక్రవారం) తాడిచర్ల పోస్టల్ కార్యాలయంలో రూ.396తో రూ.10 లక్షల ప్రమాద బీమా చేయడానికి ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సుల గల వారి బీమాకు అర్హులని పేర్కొన్నారు. క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మావోయిస్టులకు సహకరించొద్దు

మహదేవపూర్: మావోయిస్టులకు సహకరించ వద్దని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాంలో భాగంగా గురువారం మండలంలోని రాపల్లికోటలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై గ్రామస్తులతో మాట్లాడుతూ.. మావోయిస్టులకు ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని ఇందుకు కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ



మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన మేదరి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రేపాల శంకరయ్య కట్టెకోత మిషన్‌తో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ కాలుకు తగిలి తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స అనంతరం ఇంటికివచ్చిన శంకరయ్యను జిల్లా అధ్యక్షుడు గైనీ రమేష్ గురువారం పరామర్శించారు. ఆధైర్యపడొద్దు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట కాటారం మండల కోశాధికారి రాజేశ్వర్ ఉన్నారు.

హరితహారంపై సమీక్ష



పలిమెల: హరితహారంలో భాగంగా ఆర్థిక సంవత్సరం 2023–2024లో మొక్కలు నాటేందుకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏపీఓ సునీత అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హరితహారంలో నాటే మొక్కల ప్రత్యేక ప్రణాళికపై తీర్మానం చేసినట్లుఏపీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాశ్ రెడ్డి, సర్పంచ్ పుష్పలత, కార్యదర్శులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: నివాళులర్పిస్తున్న ఎంపీపీ లావణ్య



చిట్యాల: మాట్లాడుతున్న ఎంపీడీఓ రామయ్య



మొగుళ్లపల్లి: మౌనం పాటిస్తున్న ప్రజాప్రతినిధులు



మొగుళ్లపల్లి: అమరుల కుటుంబాలను సన్మానిస్తున్న ఎంపీడీఓ



అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

భూపాలపల్లి రూరల్: అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో తెలంగాణ అమరవీరులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మందల లావణ్యసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలో గురువారం అమరవీరుల స్తూపం వద్ద పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్టమధు నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మమత, ఎంపీపీ రాణిబాయి పాల్గొన్నారు.

చిట్యాల: తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు రాజ్ మహ్మద్ పాల్గొన్నారు.

మల్హర్: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలక వర్గ సభ్యులు, వల్లెకుంట ప్రభుత్వ ఉపాధ్యాయులు మహేశ్వర్, ప్రభాకర్, మోహరాజ్, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, నరేష్, ప్రవీణ్, ప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.



మహదేవపూర్: అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు

పలిమెల: అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుచ్చక్క అధ్యక్షతన అమరవీరుల స్మరక సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి, తహసీల్దార్ స్రవంతి, ఏపీఓ సునీత, సర్పంచ్ పుష్పలత, ఎంపీటీసీ సభ్యురాలు కల్యాణి ఉన్నారు.

టేకుమట్ల: రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చివరి రోజున అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో అమర వీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనిత, ఎంపీఓ సురేష్, వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, కో ఆప్షన్ సభ్యులు అఫ్జల్, సర్పంచ్, ఎంపీటీసీలు సంగి రవి, పింగిళి వెంకటేశ్వర్‌రెడ్డి, గందం సారయ్య, ఏనుగు లచ్చిరెడ్డి, బిక్కినేని ఉమేందర్‌రావు, ఆది రఘు, పెరుమాండ్ల మొగిళి, తదితరులు పాల్గొన్నారు.

రేగొండలో..

రేగొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆత్మబలిదానం చేసుకున్న రేగొండ మండలంలోని దుంపిల్లపల్లి, భాగిర్తిపేట, పెద్దంపల్లి గ్రామాలకు చెందిన అమరులు చుక్క రంజిత్, పెండ్యాల రాజయ్య, కుసుంబ గంగాదర్‌ల తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మీరవి, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ రాంప్రసాద్‌రావు, సర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కాటారంలో..

మొగుళ్లపల్లి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీఓ వినోద్‌కుమార్, ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, సర్పంచ్‌లు మోటి ధర్మారావు, ఎంపీటీసీలు చదువు రాంచంద్రారెడ్డి, ఎర్రబెల్లి వనితపున్నంచందర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాటారం: కాటారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. కాటారం గ్రామపంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



టేకుమట్లలో..



రేగొండలో..



పలిమెలలో..



మల్హర్: వల్లికుంటలో..

నాణ్యమైన విత్తనాలు అందించాలి



డీలర్లతో మాట్లాడుతున్న అధికారులు

మహాముత్తారం: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని ఎస్సై సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండలంలలోని పలు గ్రామాలకు చెందిన పత్తి విత్తనాల డీలర్లతో వ్యవసాయ, పోలీస్‌శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విత్తనాలను ఎమ్మార్పీకే విక్రయించాలని, ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు అమ్మినచో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో తిరుగుతూ లైసెన్స్‌లేకుండా ఎవరైన విత్తనాలు అమ్మినచో వారి సమాచారం అందించాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భూములు ఇవ్వలేం..

చిట్యాల: మంచిర్యాల నుంచి వరంగల్‌కు వెళ్లే గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుకు తమ పంట భూములు ఇవ్వలేమని భూపాలపల్లి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ గణేష్ జాదవ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు అధికారులకు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నవాబుపేట గ్రామానికి చెందిన రైతులు వినతిపత్రం అందజేశారు. ఈఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గతంలో ఆర్‌డీఓ, కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. తమనై ఎవరైనా బలవంతం చేస్తే ఆత్మహత్యలే శరణ్యంమని వారు



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



బెల్లంపానకం పారబోస్తున్న పోలీసులు

పలిమెల: మండలంలోని పంకెన గ్రామంలో గురువారం గుడుంబా స్థావరాలపై పోలీసులు చేసినట్లు పలిమెల ఎస్సై–2 శివకుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు పెంకన గ్రామంలోని గుండుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 800 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు పలువురు నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో సివిల్ కానిస్టేబుల్ సమ్మయ్య, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

పలకరించిన తొలకరి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో తొలకరి వాన గురువారం రాత్రి పలకరించింది. రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చలబడింది. జూన్ మాసంలో ఇప్పటికే వర్షాలు కురిసి వాతావరణంలో మార్పులు వచ్చేవి కానీ దానికి భిన్నంగా పగటిపూట 44డిగ్రీల ఉష్ణోగ్రతలకుతోడు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైన రాష్ట్రంలోకి రుతుపవనాలు రావడంతో ప్రజలు వర్షాలు పడే అవకాశం ఉందని సంబురపడుతున్నారు. వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతన్నలకు శుక్రవారం(నేటి) నుంచి పంట పొలాల్లో రైతులు బిజీ బిజీగా గడుపనున్నారు.

‘గిరి వికాస్’తో ఆర్థికాభివృద్ధి

టేకుమట్ల(రేగొండ): గిరి వికాస్‌తో గిరిజనులో ఆర్థిక అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం రేగొండ మండలంలోని రామన్నగూడెంతండాలో గిరివికాస్ పథకంలో మంజూరైన బోరు బావులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల వలసల నివారరణతో పాటు, ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరి వికాస పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఈ పథకంలో భూమి ఉన్న రైతుకు వ్యవసాయ సాగు నీరందించే లక్ష్యంతో బోరు బావులను వేపిస్తూ, విద్యుత్ మోటార్లను సైతం ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామంలో 17 బోర్లు మంజూరైనట్లు తెలిపారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని అన్నారు. వర్షాలు కురిసే సమయం ఆసన్నమైంది కావున త్వరిగగతిన పూర్తి స్థాయిలో బోర్లు వేపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీరవి, జెడ్పీటీసీ సాయిని విజయముత్యం, ఎంపీడీఓ సురేందర్, ఎంపీఓ రాంప్రసాద్‌రావు, కో ఆప్షన్ సభ్యులు రహీమొద్దీన్, స్థానిక సర్పంచ్ బిక్యానాయక్, ఎంపీటీసీ వెంకన్న, జూబ్లీపగర్ సర్పంచ్ జంగిటి నరేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, టౌన్ అధ్యక్షులు కొలెపాక భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



బోరు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

పరామర్శ

మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ సంపెల్లి రాజేశ్వర్‌రావు ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

‘దశాబ్ది’ పేరుతో ప్రజాధనం వృథా



భూపాలపల్లి రూరల్: సీఎం దిష్టి బొమ్మ దహనం చేస్తున్న నాయకులు



కాటారం: ప్రధాన కూడలిలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృథా చేస్తోందని ఆరోపిస్తూ జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఐయిత ప్రకాశ్‌రెడ్డితో కలిసి నియోజవర్గ ఇన్‌చార్జ్ సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల దృష్టిని మరల్చేందుకే సీఎం దశాబ్ది ఉత్సవాలు చేశారని ఎద్దేవా చేశారు. సుమారు రూ.500కోట్లతో ప్రభుత్వ నిధులతో ఉత్సవాలు చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఏఒక్క హామీని నేరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.

- సాక్షి నెట్‌వర్క్



మహదేవపూర్‌లో..



టేకుమట్లలో..



రేగొండలో..



గణపురంలో..



చిట్యాలలో..



మహాముత్తారంలో..

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి

మహాముత్తారం: మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పంచాయతీ కార్యదర్శి దేవేందర్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్మల, స్వరూప, ఆయాలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

టీబీ నివారణపై అవగాహన

పలిమెల: మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పంకెన ఆరోగ్య ఉపకేంద్రం, పంకెన గ్రామంలో డాక్టర్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎంపీహెచ్ఏ, ఆశాలతో కలిసి టీబీ క్లబ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి గ్రామస్తులకు టీబీ నివారణపై అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్‌లైతే తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఆకలి వేయకపోవడం, బరువు తగ్గడం, ఆలసటగా ఉండటం, రాత్రిపూట జ్వరం రావడం వంటివి టీబీ లక్షణాలన్నారు. టీబీ ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వచ్చిన తుంపర్ల ద్వారా మరోకరికి వ్యాధి వ్యాపిస్తుందన్నారు. టీబీ నిర్ధారణ అయితే ప్రభుత్వం వ్యాధిగ్రస్తుడికి ఆరు నెలల వరకు ఉచిత మందులు, రూ.500 చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. టీబీ లక్షణాలు ఉంటే వెంటనే ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించుకొని మెరుగైన వైద్యం పొంది నివారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ మాషుక్, కె.సత్యనారాయణ, ఎస్.చంద్రమోహన్,ఆశాలు నిర్మల, సమ్మక్క, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

తాత్కాలిక సర్పంచ్‌గా శ్రీనివాస్

కాటారం: కాటారం గ్రామ పంచాయతీ తాత్కాలిక సర్పంచ్‌గా ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ భవేశ్‌మిశ్రా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్ తోట రాధమ్మ అనారోగ్య సమస్యల కారణంగా వైద్య పరీక్షలు చేయించుకోవడానికి గ్రామ పంచాయతీని వదిలి వెళ్లడంతో ఉపసర్పంచ్‌కి సర్పంచ్ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు.

యువతి ఆత్మహత్య

కాటారం: కడుపునొప్పిబ భరించలేక యువతి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కాటారం మండలం కొత్తపల్లిలో గురువారం చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్ల అర్చన(18) మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వి తియ సంవత్సరం చదువుతోంది. ఇంట్లో ఎవరు లేని స మయంలో కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకొంది. కు టుంబ సభ్యులు వచ్చి గమనించడంతో అప్పటికే మృతి చెందింది. తండ్రి తాళ్ల తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

దివ్యాంగులకు పెన్షన్ పెంచాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న వంశీకృష్ణ

మల్హర్: ప్రభుత్వం అందిస్తున్న దివ్యాంగుల పెన్షన్‌ను పెంచాలని డిమాండ్ చేస్తూ జిల్లా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాచెర్ల వంశీకృష్ణ, ఏమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో మండలంలోని తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో దివ్యాంగులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. పెన్షన్ రూ.6వేలకు పెంచడంతో పాటు డబుల్ బెడ్‌రూం, 3 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు.